క్లుప్తంగా

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని కౌడిపల్లి, నర్సాపూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ వైద్యం చేయించుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఉపయోగప డుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

గన్యాతండాలో భూసర్వే



సర్వే చేస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని గన్యాతండాలో గిరిజనుల భూసమస్య పరిష్కారానికి గురువారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 204 సర్వే నంబర్‌లో అటవీశాఖ, గిరిజనుల భూములను సర్వే చేశారు. సర్వేయర్ రవిప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతానికి అటవీశాఖ అధికారులు గుర్తించిన హద్దులో సర్వే చేస్తున్నామని, మొదటి రోజు 35 ఎకరాల సర్వే పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, సర్పంచ్ రాట్ల శంకర్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

నర్సాపూర్: నర్సాపూర్ బీవీ రాజు ఇంజినీరింగ్ కాలేజీలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె, మేనేజర్ బాపిరాజు తెలిపారు. ఈ నెల 26 నుంచి మే 20 వరకు తరగతులు ఉంటాయన్నారు. నర్సాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 6వ నుంచి పదో తరగతి చదివే విద్యార్థులు 9849525808 నంబర్‌కు ఫోన్ చేసి ఈనెల 24లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తరగతులకు హాజరయ్యే వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని మోడల్ కాలనీలో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులను ఎంపీపీ మాసుల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని, రూ.4లక్షల అంచనా డ్రైనేజీ పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటలక్ష్మితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.


కొనసాగుతున్న దీక్షలు



దీక్ష చేస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు గురువారం 25 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఒకటో బేడా సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరారు.

మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చెరువులు, మంజీర నది ఒడ్డున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ శశిప్రభ, ఏపీఓ శ్యాంకుమార్ తెలిపారు. గురువారం చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ శివారులో మంజీర వాగు ఒడ్డు, చెరువులు, కుంటల వద్ద మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన చేశారు. మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, ఈసీ భగవంత్‌రెడ్డి, టీఏ విఠల్, తదితులు పాల్గొన్నారు.

పురుగుల బియ్యం తినేదెలా?



పురుగు పట్టిన రేషన్ బియ్యాన్ని చూపుతున్న లచ్చిరెడ్డిగూడెం గ్రామస్తులు



సోమక్కపేట్ రేషన్ దుకాణంలో తెట్టెలు కట్టిన బియ్యం సంచులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న రేషన్ బియ్యం తినేందుకు పనికి రాకుండాపోతున్నాయి. రేషన్ దుకాణాలకు వచ్చిన బియ్యం సంచులు ఎక్కడికక్కడ ముక్కపట్టి, పురుగులతో దర్శనమిస్తున్నాయి. గురువారం సోమక్కపేట్ రేషన్ దుకాణంలో పురుగులతో నిండిన బియ్యం సంచులు దర్శనమిచ్చాయి.

తెట్టెలు కట్టిన బియ్యం..

చిలప్‌చెడ్ మండలం సోమక్కపేట్‌లో లబ్ధిదారులు రేషన్ తీసుకునేందుకు రేషన్ దుకాణానికి వెళ్లారు. అక్కడ ఉన్న బియ్యం సంచులు పూర్తిగా పురుగులు పట్టి, తెట్టెలు కట్టి ఉండడంతో అవాక్కయ్యారు. ఇప్పటికే నెలవారి రేషన్ బియ్యం ఆలస్యంగా ఇస్తున్నారని, ఇలా పురుగు పట్టిన బియ్యం ఇస్తే ఎలా తీసుకోవాలని ప్రశ్నించారు. ఈ బియ్యం తింటే అనారోగ్యానికి గురవడం ఖాయమంటూ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తనిఖీ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై డీలర్ గౌరమ్మను వివరణ కోరగా ప్రభుత్వం నుంచి వచ్చిన బియ్యం పంపిణీ చేస్తున్నామని సమాధానం ఇచ్చారు.

లచ్చిరెడ్డిగూడెంలో ఆందోళన

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పురుగు ఉండడంపై శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రేషన్ బియ్యం తీసుకునేందుకు రేషన్‌షాపుకు వెళ్లిన లబ్ధిదారులు ముక్కిన, తెట్టెకట్టిన బియ్యాన్ని డీలర్ పంపిణీ చేస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు.

బియ్యం నిండా పురుగులే



మా ఇంట్లో ఐదుగురం ఉంటాం. డీలర్ పంపిణీ చేసిన 25 కిలోల రేషన్ బియ్యంలో పురుగులు వచ్చాయి. ముక్కపట్టి తినడానికి పనికి రాకుండా ఉన్నాయి.

– చీమల బాగమ్మ, సోమక్కపేట్

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



తూప్రాన్‌లో రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న గడా అధికారి ముత్యంరెడ్డి

తూప్రాన్: రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో ముస్లింలకు గురువారం కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడా అధికారి ముత్యం రెడ్డి, ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఎంపీడీఓ అరుంధతి, కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, సత్య లింగం, శ్రీశైలం గౌడ్ ఉన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో గురువారం జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ ఎర్రం అశోక్ తదితరులు ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాబు, ఎస్ఎంసీ చైర్మన్ బాకర్ పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ పురం నవనీత 250 లబ్ధిదారులకు తోఫాలను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, తహసీల్దార్ భిక్షపతి, డీటీ శ్రీకాంత్, సర్పంచ్‌లు నత్తి మల్లేష్, పూల అర్జున్, నర్సయ్య, మండల కో–ఆప్షన్ మునావర్, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా పాల్గొన్నారు.

టేక్మాల్ (మెదక్): టేకొమ్‌ల్ పంచాయతీలో సర్పంచ్ సుప్రజ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప గురువారం 80 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకలను అందించారు. వార్డు సభ్యులు సత్యం, సలావుద్దీన్, వసీం, భాస్కర్, సుధాకర్, రాములు, మాణిక్యం, గోపాల్, కిషన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట్ మండలం సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహ్మ స్వామి ఆలయ హుండీని ఆలయ సహాయ కమిషనర్ శివరాజ్, పరిశీలకులు రంగారావు, ఈఓ ఉప్పల శశిధర్‌ల ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా రూ.4.48 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామారం నర్సింలు, సహాయకుడు నర్సింహ్మ రెడ్డి, అర్చకుడు ధనుంజయ శర్మ పాల్గొన్నారు.

‘భగీరథ’ నీటిలో పక్షి ఈకలు



నల్లా నీటిలో వచ్చిన పక్షి ఈకలు, మాంసం ముద్దలు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలం కేంద్రంలోని బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీటిలో పక్షి ఈకలు వచ్చిన ఘటన గురువారం చోటుచేసుకుంది. బీసీ కాలనీ(గాంధీనగర్)లో మల్లేశం ఇంటి వద్ద నల్లా నుంచి పక్షి మాంసం ముద్దలు వచ్చాయి. అనుమానం వచ్చి నల్లాను తొలగించగా పక్షి ఈకలు కనబడ్డాయి. నాలుగు రోజుల క్రితం ఇలాగే పక్షి మాంసం ముద్దలు వచ్చాయని, కాలనీలోని ట్యాంకును సరిగా శుభ్రం చేయకపోవడం, ట్యాంకుపై మూత ఏర్పాటు చేయకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మిషన్ భగీరథ ఏఈ నిఖిలను వివరణ కోరగా.. గ్రామంలో మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించామమని, పైప్‌లైన్‌ను కూడా శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



పనులు పరిశీలిస్తున్న చైర్మన్ రవీందర్‌గౌడ్

తూప్రాన్: మున్సిపల్ పరిధి చేపట్టిన సీసీ రోడ్డు పనులు నాణ్యత లోపించొద్దని మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ అన్నారు. 13వ వార్డులో సీసీరోడ్డు పనులను గురువారం పరిశీలించి, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసేలా అధికారులు చూడాలన్నారు. ఆయనతో వైస్ చైర్మన్ శ్రీనివాస్, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, సత్యలింగం, శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

ఫైలేరియా కిట్లు అందజేత

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలోని బోదకాలు వ్యాధిగ్రస్తులకు గురువారం ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరిప్రియ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో 20 మంది వ్యాధిగ్రస్తులకు కిట్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మలేరియా నివారణ జిల్లా అధికారి కుమారస్వామి, ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ పంగ కవిత, ఉప సర్పంచ్ తీగల జ్యోతి, కార్యదర్శి మమత, ఎఎన్ఎమ్ రేణుక, ఆశలు పుష్పలత, సంతోష, రేణుక పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుళ్లిన కోడిగుడ్లు పౌష్టికాహారమా?



అంగన్‌వాడీ కేంద్రం ఎదుట నిరసన తెలుపుతున్న మహిళలు

నర్సాపూర్ రూరల్: పౌష్టికాహారం పేరుతో కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తారా? అంటూ గర్భిణులు, బాలింతలు ప్రశ్నించారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధి హనుమంతపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతీరోజు గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, మహిళలకు పౌష్టికాహారం కింద అందిస్తున్న కోడిగుడ్లు కుళ్లిపోయి ఉంటున్నాయని ఆరోపించారు. కళ్లిపోయిన గుడ్లు ఎందుకు ఇస్తున్నారు అంటూ అంగన్ వాడీ టీచర్‌ను ప్రశ్నించగా, ప్రభుత్వం నుంచి వచ్చిన గుడ్లను ఉడకబెట్టి అందిస్తున్నాని తెలిపింది. దీంతో ఆగ్రహించిన మహిళలు గురువారం కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ విషయమై సీడీపీఓ హేమ భార్గవిని వివరణ కోరగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాయిలాపూర్ నర్సింగారావు ఫంక్షన్‌హాల్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. నర్సాపూర్‌తో ఖబ్రస్తాన్‌కు 5ఎకరాల స్థలం కేటాయిస్తామని, మైనార్టీల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఆర్ఐ శ్రీహరి, మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్, మైనార్టీ నాయకులు సలీం, కుత్బొద్దీన్, రాజిపేట మాజీ సర్పంచ్ పాష, సయ్యద్ పాష, షఫి, సయ్యద్‌హుస్సేన్, నాసర్‌ఖాన్, నవాజొద్దిన్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామాగౌడ్, యూత్ అధ్యక్షుడు క్రిష్ణాగౌడ్, సర్పంచ్‌లు అల్మయపేట ఎల్లం, కురుమ శేఖులు, పద్మకిష్టయ్య, సంజీవ్, నరహరి, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, నల్లపోచమ్మదేవి ఆలయ ధర్మకర్తలు సంతోష్‌కుమార్, అంజాగౌడ్, దొంతుల దుర్గయ్య, రవిసాగర్, ఆత్మ డైరెక్టర్ రాజు, నవీన్‌రావ్ తదతరులు పాల్గొన్నారు.

గొర్రెల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నర్సాపూర్: మాట్లాడుతున్న జనార్దన్‌రావు

నర్సాపూర్: గొల్లకురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ జనార్దన్‌రావు అన్నారు. లబ్ధిదారులు వాటాను బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గొర్రెలు కొనుగోలు చేసి అందిస్తామని తెలిపారు. డాక్టర్ స్వప్న, డాక్టర్ సామిత్ వాస్ పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): రెండో విడత గొర్రెల పంపిణీపై గురువారం రైతు వేదికలో లబ్ధిదారులకు వెటర్నరీ డాక్టర్ పాటిల్ నాగార్జున అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, వైస్ ఎంపీపీ వినీల, తహసీల్దార్ లక్ష్మణ్, వెటర్నరీ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కొండల్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ధర్మచందర్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ చిందం సబిత లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శేరిపల్లి, సంకాపూర్ గ్రామా లబ్ధిదారులకు గొర్రెలను అందించనున్నట్లు జెడ్పీటీసీ కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనందమేరీ, మండల ప్రత్యేక అధికారిణి బ్రహ్మజీ, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, జప్తిశివునూర్ సర్పంచ్ షేక్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట(మెదక్): వారం రోజులుగా కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఓ శ్రీశైలం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అగ్నిమాపక సేవలను వినియోగించుకోవాలని, అగ్ని, రోడ్డు, జల ప్రమాదాల సమయంలో సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సిబ్బంది రాజేందర్, గోపాల్, రాజశేఖర్, నరేందర్‌గౌడ్, డాన్‌బాస్కో స్కూల్ కరెస్పాండెంట్ స్టీఫెన్ రులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు చర్యలు



స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, సర్పంచ్

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం బొమ్మారంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఈ మేరకు గురువారం గిర్దావర్ ధన్‌సింగ్, ఏపీఓ రాజు, నీటి పారుదల శాఖ అధికారి కవిత, సర్పంచ్ శంకర్‌యాదవ్‌తో కలిసి ఎర్ర చెరువు సమీపంలో ఐదెకరాల స్థలాన్ని గుర్తించారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



నర్సాపూర్: ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నర్సాపూర్: నాలుగేళ్ల సర్వీస్‌ను పూర్తిచేసిన తమను వెంటనే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు కోరారు. గురువారం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ సెక్రెటరీల సంఘం నాయకుడు మల్లన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న తమను రెగ్యులర్ చేయకపోవడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనం అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందిస్తూ తాను త్వరలో సీఎం కేసీఆర్‌ను కలిసి మీ సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని చిలప్‌చెడ్ మండల కార్యదర్శులు కోరారు. ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలన్నారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు చేస్తామని హెచ్చరించారు. కార్యదర్శులు తిరుపతి, ఆనంద్, భూమేష్, ప్రశాంతి, జితేందర్, నాగరాజు, అశోక్, దుర్గ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **చలివేంద్రం ప్రారంభం**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కమలాపూర్‌లో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు గురువారం ప్రారంభించారు. జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్నరాజేష్, వార్డు సభ్యులు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **కార్యవర్గం ఎన్నిక**

నిజాంపేట(మెదక్): టీయూడబ్ల్యూజే నిజాంపేట మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబాషి సంజీవ్, ఉపాధ్యక్షుడిగా జీడీ చంద్రకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన స్వామి, కోశాధికారిగా పప్పుల భరత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు సురేందర్ రెడ్డి, బండారి సిద్ధరాములు, వెంకట్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శ్రీకాంత్, బాల్ రాజులు ఉన్నారు.

◆ **ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

రేగోడ్(మెదక్): అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్‌కు బలమైన కేడర్ ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

◆ **హనుమాన్ ఆలయంలో పూజలు**

నర్సాపూర్: అమావాస్య సందర్భంగా పట్టణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహ, వినాయక పూజ, ఆంజనేయస్వామికి సింధూర పూజ, శివపూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి గౌడిచర్ల హరిప్రసాద్ తెలిపారు. పూజల అనంతరం పట్టణానికి చెందిన లక్ష్మీకవిత నగేష్ సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

శివాలయంలో..

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోనిగోకర్ణేశ్వర శివాలయంలో గురువారం పూజారి మహేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి విచ్చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గ్రామానికి చెందిన భక్తుడు వీరయ్య చారి అన్నదానం ఏర్పాటు చేశారు.

◆ **పైపులైన్‌కు మరమ్మతు**

నర్సాపూర్: పట్టణంలోని సంగారెడ్డి రహదారి పక్కన డ్రైనేజీ పైపులైను చెడిపోయింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ గురువారం సిబ్బందితో వెళ్లి మరమ్మతు చేయించారు. శుక్రవారం పనులు పూర్తిచేస్తామని తెలిపారు.

◆ **ఏర్పాట్లు చేయాలి**

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి గ్రామ శివారులోని ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న గోనెమైసమ్మ జాతర ఉత్సవ ఏర్పాట్లను గురువారం తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్ఐ మదుసూధన్‌గౌడ్ పరిశీలించారు. ఆలయం వద్ద నాలుగు రోజులపాటు పూజలు నిర్వహించనున్నందున భక్తులు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

◆ **కొనుగోళ్లలో ఇబ్బందులు రానీయొద్దు**

పెద్దశంకరంపేట(మెదక్): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సెర్ప్ డీపీఎం మోహన్ ఐకేపీ సిబ్బందికి సూచించారు. గురువారం స్త్రీశక్తి భవన్‌లో ఐకేపీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయా కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల పంపిణీ, రుణాల రికవరీపై లక్ష్యం మేరకు పనిచేయాలన్నారు. ఏపీఎం గోపాల్, సీసీలు నిరంజన్, లక్ష్మన్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు సీపీఆర్‌పై అవగాహన**

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించనున్నట్లు చిన్నశంకరంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

◆ **వసతులు కల్పించాలి**

రామాయంపేట(మెదక్): ఉపాధి పనులు జరిగే చోట వసతులు కల్పించాలని నార్సింగి మండలం భీంరావుపల్లి వార్డు సభ్యుడు బోయిని భూషం కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ పని స్థలంలో వసతులు లేకపోవడంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. టెంట్, నీటివసతి కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు.

◆ **‘ఎస్సీలను మోసం చేస్తున్న బీజేపీ’**

మెదక్ మున్సిపాలిటీ: అధికారంలో వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని ప్రకటించిన బీజేపీ ప్రజలను మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రలింగం మండిపడ్డారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాదిగలు ఏబీసీడీ వర్గీకరణ కోసం ఏళ్ల తరబడిగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతూ పేదలపై భారం మోపుతున్న ప్రధాని మోదీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఆయనతో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాలసాయి, హరిప్రసాద్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, శంకరన్న పాల్గొన్నారు.

◆ **ఇఫ్తార్ విందు**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని మగ్దూంపూర్‌లో జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా ముస్లింలకు గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కో–ఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు పిట్ల సత్యనారాయణ, క్రిష్ణరావు, షేక్ అలీ, ఖదీర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం**

మెదక్ మున్సిపాలిటీ: నియోజకవర్గంలో 72 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.28,84,500ల విలువైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజగౌడ్, గంగాధర్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కిష్టయ్య, గడిల శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఉమర్, సాయిలు, లింగారెడ్డి, కిషన్, రాంచంద్ర రెడ్డి, కాపు కిషన్, సాంబశివ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామాల్లో ‘కంటి వెలుగు’ శిబిరాలు**

అల్లాదుర్గం(మెదక్): నేత్ర సమస్యలు ఉన్నవారు కంటి వెలుగు శిబిరాల్లో పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి మురళి అన్నారు. గురువారం అల్లాదుర్గంలో ప్రజలకు నేత్ర పరీక్షలు చేశారు. ఇప్పటివరకు 2,489 మందికి పరీక్షలు చేశామని, 442 మంది కంటిఅద్దాలు అందించి, మరో 310 మందికి ఆర్డర్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాల్లో కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మాడ్పెట్‌పల్లిలో సర్పంచ్ రమ్య, వైస్‌ఎంపీపీ లక్ష్మీతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది సంపూర్ణ, వెంకటేశం పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేటలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, డాక్టర్ అనిల్‌కుమార్, నాయకులు విశ్వేశ్వర్‌రావు వార్డుమెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

◆ **పోలీసు కళాజాతా**

చేగుంట(తూప్రాన్): మండలంలోని బోనాల్ గ్రామంలో సైబర్ నేరాలు, బాల్యవివాహాల నివారణ, దురాచారాలపై పోలీసు కళాజాతా బృందం గురువారం అవగాహన కల్పించారు. మహిళలు, యువతుల రక్షణకు షీటీం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్, పోలీసులు పాల్గొన్నారు.

◆ **నేడు వెల్మకన్నలో బసిత లింగార్చన**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయంలో ఈ నెల 21న బసిత లింగార్చన నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు ఉమాశంకరశర్మ, రవిప్రసాద్ శర్మ తెలిపారు. రంగంపేట పీఠాధిపతి మాదవానంద సరస్వతీస్వామి ఆధ్వర్యంలో 11నదులు, 5సముద్రాలు, 21మహా క్షేత్రాల జలాలతో రుద్రాభిషేకం, శ్రీమేధ దక్షిణామూర్తి అర్చన ఉంటుందని, భక్తులు పాల్గొనాలని కోరారు.